# పాము మంత్రంలో దిట్ట

గొడవర్తి జయకుమారి

నూటవభై సంవత్సరాల క్రిందట నిజంగా జరిగిన - విచిత్రమయిన ఒక చిన్నవిషయం:

"ఆంధ్రదేశంలో, పాడిపంటలకు ప్రఖ్యాతిపొంది, దేశానికంతకీ ధాన్యసీమని పేరుపొందిన కోనసీమలో, ముంగండ అగ్రహారం అనుపేర ఒక బ్రాహ్మణగ్రామం వుంది! ఆగ్రామాన్ని శ్రీకృష్ణదేవరాయలు, ముంగండ గ్రామశాపురస్థుడు, వేగినాటికుల బ్రాహ్మణుడు అయిన ఉపద్రష్ట కేశవభట్టుకు తన భరత విద్యానైపుణ్యానికి మెచ్చుకుని యిచ్చాడుట!

ఆ గ్రామం మంచిపండితులకు, శాస్త్రవేత్తలకు, వేదఘోషలకు నిలయమై చాలా పేరుప్రఖ్యాతులు పొందింది! ఆరోజులలో మైసూరు మొదలైన అనేక దూరదేశాల నుంచి విద్యార్థులువచ్చి, సంస్కృతం, వేదం, వ్యాకరణం - మొదలయిన విద్యలు నేర్చుకొని, వెళ్లేవారుట! ఈనాడు కూడా వేదపండితులు, వ్యాకరణపండితులు-చాలామంది అక్కడ వున్నారు.

అటువంటి ముంగండ అగ్రహారంలో భైరూడుగారనే ఒకాయన మంచిపాము మంత్రగాడుగా పేరు పొందారు నూటవభై సంవత్సరాల క్రిందట! పాము మంత్రగాడంటే పాములుకరిస్తే మంత్రం వేయడమే కాదు — వెడుతున్న పామును మంత్రశక్తిచేత అక్కడికక్కడే నిలబెట్టేశేవారు! ఆయన దగ్గరకు పాము కరచిందని ఎవరైనా వచ్చి-తిరిగి నవ్వుతూ వెళ్లవలసిందేకాని - ఏ ఒక్కరూ చనిపోవడమనేది జరగలేదు! భైరూడుగారు మంచి నిష్ఠపరుడు: ఏమాత్రం తన నిష్ఠకు లోటువచ్చినా, మంత్రబలిమి పోతుందని, చాలా జాగ్రత్తగా, ఆచార వ్యవహారాలను పాటిస్తూ వుండేవారు!

అదేకాదు! మంత్రంవేయించుకుని - సంతోషంగా ఎవరైనా ఏ మామిడిపళ్లో, జాంపళ్లో పంపిస్తే-మంత్రమహిమ పోతుందని, ఒక్కపండునైనా తీసుకోకుండా "మంత్రం వేసినందుకు బహుమానాలు పంపకండి" అని చెప్పేవారు. ఒక్క దమ్మిడీఅయినా పుచ్చుకోకుండా - ధర్మంగా యిలా అందరికీ మంత్రం వేసి ప్రాణభిక్షపెడుతూన్న భైరూడుగారిని అందరూ ఎంతో గొప్పగా చెప్పుకొనేవారు!

ఒకరోజు సాయంకాలం భైరూడుగారు కోటి మెరకతోటకు తోటపనుల కోసం వెళ్లివున్నారు! సాయంత్రం ఏడుగంట లయినా యింకా రాలేదు. భైరూడుగారికి

## మఘుల్ మెహేరి

"కాదే పిచ్చిదానా! ఇంకా నువ్వు గుర్తించలేదా అతడెవరో?" అంటూ మఘుల్ మెహేరీ అషిక్‌ను పరీక్షగా చూసింది. అతడేనని నిశ్చయించుకున్నది. సంతోషంలో ముందుకు పరిగెత్తి అషిక్‌ను కౌగలించుకుంది. ఇద్దరూ స్మృతితప్పి నేల కొరిగారు. పుర్దూష్‌కే తమ్ముడు కోపోద్రిక్తుడై కాపు దూసి ఇద్దర్నీ చంపడానికి ఉద్యుక్తుడయ్యాడు. కాని పుర్దూష్ అతన్ని వారించాడు.

"శాంతించు తమ్ముడా! నుదుట వ్రాసిన రాత వృథాపోదు. జరిగేది జరక్కమానదు," అన్నాడు.

స్మృతి రాగానే మఘుల్ మెహేరీ సిగ్గుపడిపోయి పరదాచాటుకు పారిపోయింది.

"నువ్వు అషిక్ కెరిబ్ వని మాకు నమ్మకం కలిగింది. కాని ఇంతదూరం ఇంత శీఘ్రకాలంలో ఎలా రాగలిగావు?" అని అడిగాడు కే.

"మీకు నిదర్శనం చూపిస్తాను. నా శక్తితో ఒక్కవ్రేటున బండరాతిని బద్దలు చేస్తాను. అబద్ధమైతే నామెడ నరుక్కుంటాను. కాని ఇంకొక మంచినిదర్శనం చూపిస్తాను. ఏళ్లేళ్లనుంచీ అంధురాలైవున్న ఏ స్త్రీనైనా తీసుకురండి. నేను ఆమెకు దృష్టి కలిగిస్తాను," అన్నాడు అషిక్.

ద్వారంవద్ద నుంచున్న అతని సోదరి ఈ మాటలు వినగానే ఇంటికి పరిగెత్తింది.

"అమ్మా! నిజంగా అతడు నా అన్న అషిక్ కెరిబే నని తేలిపోయింది," అని చెబుతూ ముసలి తల్లిని వెంటబెట్టుకుని వివాహప్రదేశానికి తిరిగి వచ్చింది. అషిక్ తన జేబులో దాచిన మట్టిపెళ్ళను తీసి నీళ్ళలో కరిగించి ఆ నీటిని తన తల్లి కళ్లకు రాశాడు. "హాదిరిలియాజ్ ఎంత మహిమాన్వితుడో చూడండి" అన్నాడు. అతని తల్లి కళ్లు తెరిచి చూసింది. అప్పుడతని మాటలు అందరూ విశ్వసించారు. పుర్దూష్‌కే అతిలోకలావణ్యవతియైన మఘుల్ మెహేరీని అషిక్ కెరిబ్‌కు అప్పగించాడు.

ఆనందంలో పొంగిపోతూ అషిక్ ఇలాగన్నాడు:

"పుర్దూష్‌బే! నామాట విను. నా చెల్లెలు మఘుల్ మెహేరీకి ఎందులోనూ తీసిపోదు. నేనిప్పుడు లక్షాధికారిని. మఘుల్ మెహేరీకి ఎంత వెండిబంగారం ఉన్నదో అంతా ఈమెకిస్తాను. కనుక నీవీమెను వివాహం చేసుకొని సుఖపడు." ★

ఒక్కతే కూతురువుంది—మిగిలిన వారందరూ మొగపిల్లలే! అందులో పెద్ద ఆయనకు వివాహమయింది! కోడలు కాపురానికి కూడా వచ్చింది!

భైరూడుగారి కూతురు, కోడలు ఏపనికి వెళ్ళాలన్నా, ఏం చేయాలన్నా—యిద్దరూ కలిసే, వంతులుపోతూ వెడుతూండేవారు. ఆ రోజు సాయంత్రం భైరూడుగారి కూతురుకు కడుపునొప్పిగా వుందని చెంబుతోనీళ్ళు పుచ్చుకుని సంపెంగ పెరట్లోకి వెళ్ళింది— ఆమెతో పాటు భైరూడుగారి పెద్దకోడలూ వెళ్ళింది! మంచి వెన్నెలకాస్తూంది. వీధులు యింకా జనసంచారంతో కిటకిట లాడుతూనే వున్నాయి!

భైరూడుగారికూతురు కూర్చున్న చోట ఒక పుల్లను చేత్తోతీసి—ఆ సంపెంగ పొదలో గుచ్చుతూ కూర్చుంది!

ఇంతలో— కొంతసేపటికి ఒక రెండుగజాలపొడుగు, రోకలిఅంత లావూ కలిగిన గోధుమవర్ణం త్రాచుపాము "బుస్" మంటూ పడగ విప్పి పైకివచ్చింది. అంతే! ఎలాగ తప్పించుకుని బయటపడినారో—యిద్దరూ ఒణికిపోతూ ఒక్క గెంతులో యింట్లోకివచ్చి పడ్డారు! ఇంట్లోవున్న తల్లితో సంగతిఅంతా చెప్పింది కూతురు-- హడలిపోయింది తల్లి!

"సరే! ఎటూ వెళ్ళకండి! పాము పగ—చాలా ప్రమాదమయినది సుమా, నాన్న తోటనుంచి వచ్చాక, విషయం చెపుదాంలెండి" అని పిల్లలని ఓదార్చింది.

భైరూడుగారి మండువా సావడి చాలా పెద్దది! మండువా చిల్లులోంచి వెన్నెల మండువా సావిట్లో పడుతూంది! ఏదో పనిమీద భైరూడుగారి పెద్దకోడలు సావిట్లోకి వచ్చింది! మండువాలో ఒకమూల జల్లెడులాగ చుట్టచుట్టుకుని—ఆ తెల్లని వెన్నెలలో మెరుస్తూ ఆదే పాము పడుకునివుంది— కోడలు చూసి హడలిపోయింది. ఒక్కసారి "బాబోయ్!"—అని గొంతెత్తి అరచింది. పడమటింట్లో వున్న అత్తగారూ, ఆడబిడ్డా ఈ కేకకి ఏమిటో అని యివతలకు వచ్చారు! పెద్దకోడలు భయంతో ఒణికిపోతూవుంది. తీరా చూసేటప్పటికి రెండుబారల త్రాచుపాము చుట్టచుట్టుకుని మెరుస్తూంది! ఆ పాముని చూసిన అత్తగారు' ఆడబిడ్డా భయపడిపోతూ— గుమ్మంలోనే భైరూడుగారి రాకకోసం ఎదురు చూస్తూ నుంచునివుండిపోయారు!

ఇంతలో కోటిమెరకతోటనుంచి యింటికి తిరిగివచ్చారు భైరూడుగారు! గుమ్మంలో భయంతో ఒణికిపోతూనుంచున్న భార్యను, కూతుర్ని చూసి అసలుసంగతి ఏమిటని అడిగి తెలుసుకున్నారు!

భయంతో జరిగిన కథనంతనూ చెప్పింది కూతురు!


"అదిగో! మండువా సావిట్లో తిష్ఠవేసుకు వరుంది సర్పరాజు"— అంటూ వేలెట్టి చూపింది భర్తకు భార్య!

ఈ మాటలను విన్న భైరూడుగారు ఏమనుకున్నారో మరి— వెంటనే చేతిలోవున్న తోటసామానులను అక్కడనే పడేసి "ఏడీ! సుబ్రహ్మణ్యేశ్వరుడేడీ?—" అంటూ మండువా సావిట్లోకి గబగబా పరుగెత్తారు.

ఇంతలో "ఈపామే నాన్నా, నన్ను సంపెంగ పెరటినుంచి తరు


గడియారం, వెలగలవస్తువులు

రు 4/- లకే!!!



మనోహరమైన సువాసనగల మా పుష్పరాజ్ హేర్ ఆయిల్ 4 సీసాలు రు. 4/-లకు కొన్నవారికి నూనెతో కూడా యీ క్రింది వస్తువులు పంపబడును. ఒక 200 అడుగుల ఫోకస్‌గల నికిల్ కేసు టార్చిలైట్, ఒక గోల్డు క్లిప్పు అమెరికన్ ఫౌన్‌టెన్ కలము, ఒక సిగరెట్ లైటర్, ఒక సన్‌గాగిల్సు కంటి అద్దాలు, ఒక చేతిగుడ్డ, ఒక అందమైన చిన్న డోలి రిష్టువాచి, లేక ఒక నికిల్ కేసు దిట్టమైన మిషనుగలిగి సరియైన గంటచూపే పాకెట్ వాచి. పోస్టేజి రు. 1-12-0. ఇంగ్లీషులో ఉత్తరాలు వ్రాయాలి. వెంటనే ఆర్డరు చేయండి.

Britania Store (D. 3) 108, Hari Ghosh Street, CALCUTTA.

## ★ పాముమంత్రంలో దిట్ట ★

ముకువచ్చింది"—అంటూ కూతురు ఏడుపు మొదలుపెట్టింది!

ఈ మాటలువిన్న భైరూడు గారికి చాలా బాధ కలిగింది— మండిపడిపోయారు!

భైరూడు సంతానంమీదనే సర్పరాజు దాడిచేయ తలపెట్టాడా! ఏనాడూ యింటిపైపుకైనా రాని యీ సర్పరాజుకు ఈనాడు ఏం అవసరమయిందో! భైరూడంటే పాములనే గిరిగీసి నిల్పగల శక్తి వున్నవాడని తెలియదు కాబోసును?"—సరే! చూస్తాను. అంటూ తిన్నగా పెరట్లోకి వెళ్లి, నూతివద్ద స్నానంచేసి, శుభ్రంగా మడికట్టుకుని, చేతిలో యింతసుక పట్టుకుని తిరిగి సావిట్లోకివచ్చి నిలుచున్నారు.

కొంతసేపు ఏదో మంత్రోచ్చారణచేశారు! అంతే! పడుకున్న సర్పరాజు నెమ్మదిగా,

"ఎందుకమ్మాయి ఏడుస్తున్నావ్?"

"మా అన్నయ్యకు సెలవులు ఇచ్చారు. నాకు ఇయ్యలేదు."

"నీకెందుకివ్వలేదు."

"నేనింకా బడిలో చేరలేదుగా."

—ముక్కామల మధుసూదనరావు, రాజమండ్రి.

భయంతో వచ్చినదారినే వెళ్లిపోవడం ప్రారంభించింది! అయినా భైరూడుగారికి కోపం చల్లారలేదు. "మంత్రశక్తిగల భైరూడువున్నాడని తెలిసికూడా, నా సంతానం మీద ఎందుకు యిలా ప్రవర్తించావ్?"— అని గట్టిగా అరుస్తూ వెళ్లిపోతూన్న సర్పాన్ని తిరిగి ఒక మంత్ర పఠనంతో అక్కడనే నిలిపివేసి—చేతులతో తీసిపట్టుకుని "ఈరోజు మొదలెట్టుకుని భైరూడు వంశం జోలికి నీవు, నీజాతి రాకూడదు. నీజోలికిగాని, నీజాతి జోలికిగాని మావంశంలో ఎవరూ రారు. నీదారి నీది. మాదారి మాది—వెళ్లు"—అని హెచ్చరించి పామును విడిచేశారు!

వెంటనే తలఅయినా ఎత్తకుండా సర్పరాజు వెళ్లిపోయింది! ఆనాటి నుంచీ భైరూడుగారి వంశంజోలికి పాములుగాని, పాములజోలికి వీరుగాని పోవడం అనేది జరగలేదు! నాటినుంచీ భైరూడుగారి వంశంలో పాము మంత్రం వారసత్వవిద్య అయింది.

హూశాశా! చాలులా!!

ఆంధ్రులలో ఎటువంటి మంత్రశక్తి కలిగినవారు వుంటారో?! ★





గొల్లభామ మార్కు

తియ్యని గడ్డ మీగడపాలు

ప్రశస్తమైనది.

ఇప్పుడు 4 పౌన్ల టిన్నులలోకూడా లభించును.

నెస్లేస్, పో. బా. నెం. 180, మద్రాసు-1.

NMM/G/2 A.